లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సు

బ్యూటీషియన్ కోర్సును ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఖమ్మం సిటీ, జనవరి 30: ఖమ్మం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సహకారనగర్‌లోని సంస్థ భవనంలో స్వయం ఉపాధి కల్పనలో భాగంగా యువతులకు గురువారం బ్యూటీషియన్ కోర్సు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వెన్నుదన్నుగా నిలవాలనే లక్ష్యంతో ఈ తరహా కార్యక్రమాలను చేపట్టామన్నారు. లయన్స్‌క్లబ్ సంస్థ ప్రతినిధులు ఆచవరపు రాఘవరెడ్డి, ఆచవరపు హైమావతి బ్యూటీషియన్ కోర్సు సామగ్రిని ఉచితంగా అందించారు. నిరుపేద మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గెల్లా శ్రీరామ్, దుర్గా నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, ఎన్.కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, అవోపా కృష్ణమూర్తి, వెంకయ్య, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, గోంగూర నాగలత, బ్యూటీషియన్ వెన్నెల, ట్రైనర్ అంజలి, వెంకటేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

టూ వీలర్ ఆవిష్కరణ

వెహికిల్‌ను విడుదల చేస్తున్న మేయర్ నీరజ

రఘునాథపాలెం, జనవరి 30 : ప్రముఖ టూవీలర్ కంపెనీ హీరో మోటాకార్ప్ వారి డెస్టిని 125సీసీ నూతన వాహనాన్ని గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహనం చాలా బాగుందని, అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు. సంస్థ ఎండీ ఈశ్వరప్రగడ రంగనాథ్ మాట్లాడుతూ అలాయ్ వీల్స్, సీట్ సౌకర్యం, ఎల్ఈడీ ప్రాజెక్ట్, హెడ్ ల్యాంప్ పలు ఫీచర్స్‌తో వాహనం అందుబాటులో ఉందని అన్నారు.

ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

మధిర, జనవరి 30: మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిరిపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో సైదులు గురువారం సందర్శించారు. ఉపకేంద్ర పరిధిలో గర్భిణుల నమోదు, వైద్య పరీక్షలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఓపీ తదితర పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ నిర్మలజ్యోతి, ఎంఎల్‌హెచ్ పీ.ప్రదీప్, సుజాత, ఝాన్సీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో సీమంతాలు

ఖమ్మం, జనవరి 30 : ఖమ్మం నగరంలోని 51వ డివిజన్‌లో గల బురహాన్‌పురంలో స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్పొరేటర్ రమ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. పుట్టబోయే బిడ్డకు ఎలాంటి అనారోగ్యం రాకుండా ఉండాలంటే తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు పూలు, పండ్లు, చీరె, జాకెట్, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో నగర దీపికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమావేశం

ఖమ్మం అర్బన్, జనవరి 30 : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ జిల్లా కమిటీలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. గురువారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, దుర్గాభవాని, రాజు, నాగేశ్వరరావు, వెంగళరావు, ఏవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా 'గండమళ్ల'

కారేపల్లి, జనవరి 30: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా గండమళ్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. మండలంలోని ఉసిరికాయలపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో సంఘం వ్యవస్థాపకుడు దమ్మాలపాటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బీ.వెంకటేశ్వరరావు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షుడిగా ఊరుకొండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు రమేష్, కోశాధికారిగా తాతా కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శులుగా రఫీ, కే.బాబురావు, సహాయ కార్యదర్శులుగా పీ.లక్ష్మణ్, ఎం.వేణు, జిల్లా ఎగ్జిక్యూటివ్‌గా దుద్దుకూరి సుమంత్‌ను ఎన్నుకున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కూసుమంచి, జనవరి 30: మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఉపాది హామీ పథకం ఉద్యోగులు గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మూడు నెలల నుంచి వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం స్పందించిన తమకు వెతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాదిహామి పథకం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కుష్ఠు నిర్మూలనపై అవగాహన

ముదిగొండ, జనవరి 30: జాతీయ కుష్ఠు వ్యాధిపై ఫిబ్రవరి 13వ తేదీర వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి అరుణాదేవి తెలిపారు. గురువారం ముదిగొండలోని పీహెచ్‌సీలో ఆమె మాట్లాడుతూ కుష్ఠుపై అపోహలు తొలగించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కుష్ఠు లక్షణాలు ఉన్న వారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎల్‌వోసీ అందజేత

కారేపల్లి, జనవరి 30: వైద్య ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్న బాధితుడికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ గురువారం ఎల్‌వోసీ అందజేశారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన పచ్చిపాల సైదులు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులు పెట్టలేని స్థితిలో ఉండగా బాధిత కుటుంబ సభ్యులు వైరా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వైద్యానికి అవసరమైన రూ.2 లక్షలకు ఎల్‌వోసీను కుటుంబ సభ్యులకు అందజేశారు.

వెంకన్న అశయాలను కొనసాగిద్దాం

తిరుమలాయపాలెం, జనవరి 30: రేపాకుల వెంకన్న ఆశయాలను కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రేపాకుల వెంకన్న జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్థూపాన్ని గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండి రమేశ్, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, పద్మనాభుల సుధాకర్, అంగిరేకుల నర్సయ్య, దొడ్డ లింగస్వామి, లక్ష్మణ్, సీపీఐ(ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్) డివిజన్ నాయకులు రేపాకుల శివలింగం పాల్గొన్నారు.

ఓ మహాత్మా.. కాంగ్రెస్‌కు కళ్లు తెరిపించు..!

ఖమ్మం: మాట్లాడుతున్నమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, పక్కన పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, పెనుబల్లి, సత్తుపల్లి, మధిర గ్రామాల్లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం, జనవరి 30 : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించి, జ్ఞానోదయం కలిగించాలని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ మహాత్మాగాంధీని వేడుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఖమ్మం బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ మహాత్ముడి అడుగుజాడల్లో శాంతియుత మార్గంలో స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించారన్నారు. సబ్బండవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. తెలంగాణ ముఖచిత్రాన్ని, పేదల బతుకుచిత్రాన్ని సమూలంగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. దేశంలోనే తెలంగాణను ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్ది అగ్రగామిగా నిలబెట్టారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420రోజులు అవుతున్నదని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రజలకు అందించలేకపోయారని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉందన్నారు. 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దీనిని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తెలుస్తుందన్నారు. గురుకుల్లాలో కల్తీ ఆహారం తిని 55మంది విద్యార్థులు మృతిచెందారన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని, రైతుబంధు, రైతుభరోసా, ఆసరా ఫించన్ల పెంపు లేదన్నారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. ఎన్నికల కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని తమ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను వదలబోదని, ప్రజల వెంటే బీఆర్ఎస్ నడుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఎస్‌కే మక్బుల్, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్‌రావు, బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, బోజెడ్ల రామ్మోహన్, డోన్ వాన్ రవి, కొప్పెర నర్సింహారావు, దడాల రఘు, మాటేటి కిరణ్, షకీనా, అబ్బాస్, బలుసు మురళీకృష్ణ, బురా న్, షేక్ ఉస్మాన్, తోడేటి లింగరాజు, మేరీ, పిల్లుట్ల కృష్ణ, బాజె ట్టి పణి కృష్ణ, దండుగుల రాంబాబు, నారమళ్ల వెంకన్న, న న్నే, నారసోగు వెంకటేష్, పాలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, నాగరాజు, కిషోర్, నామవరపు సతీష్, నాగేశ్వరరావు, ఊర్మిళ, రంగరాజు, మాధవి, రవి, ఎల్లయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్..

సత్తుపల్లిటౌన్, జనవరి 30: సత్తుపల్లి పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం సత్తుపల్లిలో మహాత్మాగాంధీ విగ్రహాని కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమా, నాయకులు కూసంపూడి రామారావు, అంకంరాజు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మోదుగు పుల్లారావు, కాల్నేని వెంకటేశ్వరరావు, చాంద్‌భాషా, అద్దంకి అనిల్, గండ్ర రఘు, మారుతి సూరిబాబు, మేకల నర్సింహారావు, నరుకుళ్ల శ్రీనివాసరావు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మిద్దె శ్రీను, గాదే సురేశ్, వెదుళ్ల నాగు, దావుద్, విజయ్, రాంబాబు, చేపల వెంకటేశ్వరరావు, చంటి, పురుషోత్తంరావు, రాము, మందపాటి సూర్యప్రకాశ్‌రెడ్డి, నాగార్జునచారి పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, జనవరి 30: వీఎం.బంజర రింగ్‌సెంటర్‌లో నిరసన చేపట్టారు. తొలుత రింగ్‌సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, నాయకులు లక్కినేని వినిల్‌బాబు, మందడపు అశోక్, కొప్పుల గోవిందరావు, టీవీ.రామారావు, వంగా గిరిజపతి, కనగాల సురేశ్, తాళ్లూరి శేఖర్‌రావు, చలపతిరావు, ఏటుకూరి చిన్నబాబు, మొగిలి పువ్వు వెంకటేశ్వరావు, పొట్లపల్లి ప్రసాద్, గౌస్‌పాషా, మరకల చంటి, మరలకల వెంకట్, తావూనాయక్, దొడ్డపునేని రవి, పొట్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అదేవిధంగా కల్లూరులో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ కల్లూరు మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవల్లి రఘు, నాయకు లు కట్టా అజయ్‌కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, కట్టా అర్లప్ప పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, జనవరి 30: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరెడ్డి, ఎస్‌కే.ఖాదర్, కొత్తపల్లి నర్సింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వీరంశెట్టి సీతరామయ్య, నాగేశ్వరరావు, అబ్దుల్ ఖురేషి, వేల్పుల శ్రీను, చీదిరాల రాంబాబు, కొండ పాల్గొన్నారు.

వేంసూరులో..

వేంసూరు, జనవరి 30: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మర్లపాడు సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, మందపాటి మహేశ్వరరెడ్డి, దొడ్డ చక్రధర్‌రెడ్డి, రావు శ్రీనివాస్, మారోజు సురేశ్, యర్రా రమేశ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి:(కల్లూరు), వేంసూరు, వైరాలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మరియమ్మ మృతికి నివాళి

మరియమ్మ భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

వైరాటౌన్, జనవరి 30: వైరా మున్సిపాలిటీ 7వ వార్డు సీపీఎం పార్టీ నాయకుడు, మాజీ వార్డు మెంబర్ వేల్పుల మైకేల్ తల్లి మరియమ్మ మృతి చెందారు. గురువారం ఆమె భౌతికకాయానికి పలువురు నాయకులు నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, ఫణితి శ్రీను, బొర్రా గోవిందరావు, కన్నెగంటి హుస్సేన్, గుగులోత్ రాము, అల్లు భూషణం, ఫణితి పిచ్చయ్య, దారా వెంకన్న, ఫణితి సుందర్‌రావు, పసుపులేటి వెంకన్న, గుత్తా రామారావు ఉన్నారు.

రంగారావుకు నివాళి

వైరాటౌన్, జనవరి 30: వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కాంగ్రెస్ నాయకుడు వెంపటి రంగారావు ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. గురువారం వారి స్వగృహంలో భౌతికఖాయానికి పలువురు నాయకులు నివాళి అర్పించా రు. ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, ఫణితి శ్రీను, బొర్రా గోవిందరావు, పసుపులేటి వెంకన్న, గుత్తా రామారావు పాల్గొన్నారు.

వీర్యాకు నివాళి

వీర్యా మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం, జనవరి 30: మండలంలోని సోలీపురం గ్రామపంచాయతీ శివారు హళావత్‌తండాకు చెందిన బీఆర్ఎస్ సానుభూతిపరుడు హళావత్ వీర్యా(70) గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, బీఆర్ఎస్ నాయకులు ఆర్మి రవి, దారావత్ శంఖకర్‌నాయక్ తదితరులు వీర్యా భౌతికఘాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రజలకు సేవలందించిన ఉద్యోగులకు గుర్తింపు

డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి, అధికారులు

బోనకల్లు, జనవరి 30: ప్రజలకు సేవలందించిన ఉద్యోగికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని డీఎంహెచ్‌వో కళావతిబాయి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో సీహెచ్‌వోగా 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పెద్దపాక శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమం బోనకల్లు ఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఉద్యోగులు ఎప్పుడైనా పదవీ విరమణ చేమాల్సి ఉంటుందని, కానీ వైద్యరంగంలో ఉన్న ఉద్యోగులు ఎప్పుడు ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటారన్నారు. నల్గొండ రిటైర్డ్ డీఎంహెచ్‌వో కొండలరావు మాట్లాడుతూ వైద్యరంగంలో పనిచేసే ఉద్యోగులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం శ్రీనివాసరావు, ఆయన సతీమణి సరోజాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోల రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాగం హేమంతరావు, తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంఈవో దామాల పుల్లయ్య, వైద్య అధికారి స్రవంతి, బాలకృష్ణ, సూపర్‌వైజర్లు దానయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన

మాట్లాడుతున్న ఎంవీఐ రవిచంద్ర

ఎర్రుపాలెం, జనవరి 30: జాతీయ రోడ్డు మాసోత్సవాలు సందర్భంగా స్థానిక సరస్వతి డిగ్రీ కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, అసిస్టెంట్ ఎంవీఐ రవిచంద్ర ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు నడిచేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నాగిరెడ్డి, రమేశ్, శ్యాంప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీభాస్కర్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో పర్యావరణ విద్య పరీక్ష

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీనజ్యోతి

వైరాటౌన్, జనవరి 30: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి తెలిపారు. జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు తప్పనిసరిగా పర్యావరణ విద్యలో ప్రాక్టికల్, ఎగ్జామ్‌ను ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం పాస్ కావాలని తెలిపారు. కళాశాలలో 81మంది విద్యార్థులకు 76మంది హాజరైనట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండి ఈశ్వర్ వోట్ ఆఫ్ థ్యాంక్స్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులపై భారం మోపుతున్న ప్రభుత్వం

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఎర్రుపాలెం, జనవరి 30: ప్రజాపాలనలో భాగంగా నాలుగు పథకాల అమలుకు సంబంధించి కేవలం పంచాయతీ కార్యదర్శులకు మాత్రమే బాధ్యులను చేయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శులకు ఇతర శాఖల పనులు, సర్వేలు, విధులను కేటాయించడం వల్ల అదనపు పనిభారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన పనులను కేటాయించవద్దని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి

ఖమ్మం వ్యవసాయం: నివాళి అర్పిస్తున్న వర్తకసంఘం నాయకులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 30: జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి గురువారం ఖమ్మం నగరంలోని వర్తకసంఘం కార్యాలయంలో జరిగాయి. వర్తకసంఘం అధక్ష్య, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఆయా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. వర్తకసంఘం కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వర్తకసంఘం ఉపాధ్యక్షుడు జీవై నరేష్(సోమ నర్సింహారావు), సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, ఈసీ సభ్యులు కైలాసపు వేణుగోపాల్‌రావు, విడాల శ్రీనివాసరావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, యడ్లపల్లి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం క ల్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల వెంకటపురుషోత్తమరాజు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కల్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గొండేల ముత్తయ్య, కుంచం కృష్ణారావు, వేములపల్లి మల్లికార్జునరావు, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం చైర్మన్ కపిలవాయి జగన్మోహన్‌రావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ కార్యాలయంలో..

మధిర: విద్యుత్‌శాఖ కార్యాలయంలో..

మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనంపాటించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మధిర పట్టణ ఏఈ ఎస్.అనిల్‌కుమార్, రూరల్ ఏఈ ఎస్.మైథిలి, ఈఆర్వో ఏఏవో కే.రాజేశ్వరి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

సత్తుపల్లి: గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బెటాలియన్ అధికారులు

సత్తుపల్లి, జనవరి 30: మండలంలోని బీ.గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో గురువారం బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్‌డీ.రంగారెడ్డి గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బెటాలియన్ ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ మినిస్టీరియల్ సాఫ్ట్ ఆఫీసర్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్, జనవరి 30: గాంధీ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి సెంటర్‌లో ఎమ్మెల్యే మట్టా రాగమయి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, మెటీరియల్స్‌ను అందజేసిన సేవా సంస్థ సభ్యులు

ఎర్రుపాలెం, జనవరి 30: మండలంలోని జమలాపురం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్, పరీక్ష ప్యాడ్లను గురువారం అందజేశ